www.kalamjyothi.com
# కలంజ్యోతి
రేపటి కోసం
బుధవారం
07 మే 2025

## విలేఖరులు కావలెను

కలంజ్యోతి తెలుగు దిన పత్రికలో పనిచేసేందుకు జిల్లా స్టాఫర్లు, కంట్రీబ్యూటర్లు కావలెను. తెలుగు భాషపై పూర్తిస్థాయిలో పట్టు.. సమకాలీన రాజకీయాలు, సామాజిక అంశాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి 'కలంజ్యోతి' సాదర స్వాగతం పలుకుతోంది.
సెల్ : 9494 009 003




# ఆపరేషన్ సిందూర్

2లో



## పహల్గాం ప్రతీకారానికి
## పాక్‌లోని ఉగ్రస్థావరాలపై విరుచుకుపడ్డ భారత్



### ప్రత్యక్షంగా పర్యవేక్షించిన మోదీ..

'ఆపరేషన్ సిందూర్'ను ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రత్యక్షంగా పర్యవేక్షించారు. పాకిస్థాన్‌లోని 9 ఉగ్రవాద స్థావరాలను సైన్యం విజయవంతంగా విధ్వంసం చేసింది. భారత్ మెరుపుదాడుల నేపథ్యంలో పాక్ సైన్యం సరిహద్దుల వెంబడి కాల్పులకు తెగబడింది. సరిహద్దుల్లో ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు వాయు రక్షణ వ్యవస్థ సన్నద్ధంగా ఉంది. ఉగ్రవాద శిబిరాలపై దాడులను భారత ఉన్నతాధికారులు ప్రపంచ దేశాలకు వివరించారు. పాకిస్థాన్‌లోని ఉగ్రవాద స్థావరాలపై దాడులు చేసినట్టు అమెరికా, రష్యా, యూకే, సౌదీ అరేబియా, యూఏఈకి సమాచారం అందించారు. మెరుపు దాడులపై వాషింగ్టన్ డీసీలోని భారత ఎంబసీ ప్రకటన విడుదల చేసింది. పాక్ పౌరులు, ఆర్థిక, సైనిక స్థావరాలపై దాడి చేయలేదని స్పష్టం చేసింది. ఈమేరకు అమెరికా విదేశాంగ కార్యదర్శితో .. జాతీయ భద్రతా సలహాదారు అజిత్ డోభాల్ (Security Advisor Ajit Doval) మాట్లాడారు. మరో వైపు ఉగ్రవాద స్థావరాలపై భారత్ దాడులకు స్పందించి అమెరికా అధ్యక్షుడు ట్రంప్ స్పందించారు. భార్‌పాక్ మధ్య ఉద్రిక్తతలు త్వరలో సమసిపోవాలన్నారు. బుధవారం ఉదయం ప్రధాని అధ్యక్షతన సీసీఎస్ సమావేశం జరగనున్నట్టు సమాచారం.

- పీఓకేలో 9 ఉగ్ర స్థావరాలపై భారత త్రివిధ దళాల దాడి
- దాడులు ధృవీకరించిన పాక్
- వందమందికి పైగా మృతి
- బదులిస్తామన్న పాక్ ప్రధాని
- సరిహద్దుల్లో కాల్పులు
- విమానాశ్రయాల మూసివేత

కలంజ్యోతి
బుధవారం 07.05.2025 General News

# ఆపరేషన్ సిందూర్












**న్యూఢిల్లీ :**

పహల్గాం ఉగ్రదాడితో భారత్, పాక్‌ల మధ్య తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు చోటుచేసుకున్న వేళ కీలక పరిణామం జరిగింది. ఉగ్రదాడికి భారత్ ప్రతీకార చర్యలు చేపట్టింది. మంగళవారం అర్ధ రాత్రి 1:44 గంటలకు 'ఆపరేషన్ సిందూర్' పేరుతో పాకిస్థాన్ లోని ఉగ్రస్థావరాలపై భారత సైన్యం మెరుపు దాడులు చేపట్టింది. భారత ఆర్మీ, ఎయిర్ ఫోర్స్, నేవీ బలగాలు సంయుక్తంగా ఈ దాడిని నిర్వహించాయి. మిస్సైళ్లతో లక్ష్యాలపై విరుచుకుపడ్డాయి. పాక్ ఆక్రమిత కశ్మీర్‌తో పాటు పాకిస్థాన్‌లోని ఉగ్ర మౌలిక సదుపాయాలను ధ్వంసం చేశాయి. భారత్‌పై సీమాంతర ఉగ్రదాడులకు కుట్రపన్నినట్లు భావిస్తున్న మొత్తం తొమ్మిది స్థావరాలపై ఆర్మీ దాడులు చేపట్టింది. పూర్తి కచ్చితత్వంతో దాడులు చేసినట్లు పేర్కొంది. ఉద్రిక్త పరిస్థితులకు తావులేకుండా.. పాక్ సైనిక సదుపాయాలపై ఎక్కడా దాడులు చేపట్టలేదని భారత ప్రభుత్వం పేర్కొంది. దేశ వ్యాప్తంగా బుధవారం కేంద్ర ప్రభుత్వం మాక్ డ్రిల్స్ నిర్వహించనున్న వేళ ఈ దాడులు చేయడంతో సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. ఆపరేషన్ సిందూర్‌పై పలువురు కేంద్ర మంత్రులు, ప్రముఖులు సోషల్ మీడియా వేదికగా స్పందిస్తున్నారు. 'ఆపరేషన్ సిందూర్' అనంతరం 'భారత్ మాతా కీ జై' పేరుతో పలువురు కేంద్ర మంత్రులు, ప్రముఖులు సోషల్ మీడియాలో పోస్టులు చేస్తున్నారు.

పహల్గాం దాడికి బాధ్యులను జవాబుదారీగా ఉంచేందుకు కట్టుబడి ఉన్నామని భారత్ వెల్లడించింది. దాడులకు సంబంధించి పూర్తి వివరాలను త్వరలో వెల్లడిస్తామని రక్షణశాఖ ప్రకటించింది. భారత ప్రభుత్వం ప్రకటన అనంతరం ఇండియన్ ఆర్మీ స్పందించింది. 'న్యాయం జరిగింది' అని ఎక్స్‌లో పోస్టు చేసింది. మెరుపు దాడులక్కు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. అయితే దాడులు చేపట్టిన ప్రాంతాలకు సంబంధించిన వివరాలను భారత్ సైన్యం ఇంకా వెల్లడించలేదు. మరోవైపు భారత్‌లోని శ్రీనగర్, జమ్ము, అమృత్‌సర్, ధర్మశాల, లేహ్ విమానాశ్రయాలను భారత్ మూసివేసినట్లు సమాచారం.

### దాడులపై స్పందించిన పాక్ ప్రధాని

మరోవైపు భారత్ దాడులను పాక్ సైన్యం ధ్రువీకరించింది. పాక్ డీజీ ఐఎస్‌పీఆర్ లెఫ్టినెంట్ జనరల్ అహ్మద్ షరీఫ్ చౌదరీ స్పందించారు. పాక్‌లోని కొట్లీ, మురిడ్కే, బహవల్పూర్, ముజఫరాబాద్ ప్రాంతాల్లో ఈ దాడులు జరిగినట్లు తెలిపారు. ఈ దాడుల్లో ముగ్గురు చనిపోయారని, 12 మందికి గాయాలైనట్లు పాక్ ఆర్మీ పేర్కొంది. సమయం చూసుకొని బదులుగా స్పందిస్తామని పేర్కొన్నారు. భారత్ తాత్కాలిక ఆనందాన్ని శాశ్వత దుఃఖంతో భర్తీ చేస్తామని అన్నారు.

ఇండియన్ ఆర్మీ మెరుపు దాడులపై పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ స్పందించారు. "మోసపూరిత శత్రువు పాకిస్థాన్‌లోని 5 ప్రాంతాల్లో దాడులు జరిపింది. ఈ చర్యలకు పాకిస్థాన్ కచ్చితంగా బదులు తీర్చుకుంటుంది. ఈ సమయంలో పాక్ సైన్యం వెంట దేశమంతా నిలబడి ఉంది. శత్రువును ఎలా ఎదుర్కోవాలో పాకిస్థాన్, ఆర్మీకి తెలుసు. ప్రత్యర్థి దుష్ట ప్రణాళికలను ఎట్టి పరిస్థితుల్లోనూ నెరవేరనీయం" అని ఎక్స్‌లో పోస్టు చేశారు. ఈ దాడులను ఆయన యుద్ధ చర్యలను అని పేర్కొన్నారు. పాక్ ప్రధాని ప్రకటన తర్వాత.. సరిహద్దులోని పూంఛ్, రాజౌరి సెక్టార్లలో పాక్ సైన్యం కాల్పులు ప్రారంభించింది. దీంతో భారత్ సైతం కాల్పులు మొదలుపెట్టింది. ఎల్‌వోసీ వెంట ఇరు దేశాల సైనికుల కాల్పులతో ఉద్రిక్త వాతావారణం నెలకొంది. దాడులు జరిగిన ప్రాంతాల్లో మురిడ్కే టెర్రరిస్టు గ్రూప్ లష్కరే తొయిబాకు హెడ్ క్వార్టర్స్‌గా ఉంది. ఇక పంజాబ్ ప్రావిన్స్‌లోని బహవల్పూర్‌లో మసూద్ అజార్ నేతృత్వంలోని జైష్ ఎ మహ్మద్ స్థావరం ఉంది.

### భారత్ సైన్యం దాడులు జరిపిన ప్రాంతాలు ఇవే..

**అప్రమత్తమైన డిఫెన్స్ వ్యవస్థలు**

భారత్ దాడులతో పాక్ అప్రమత్తమైంది. లాహోర్, సియాల్‌కోట్ ఎయిర్‌పోర్ట్‌లను 48 గంటల పాటు మూసివేసింది. భారత్ ప్రతీకార దాడుల చేపట్టిన అనంతరం భారత భద్రతా సలహాదారు అజిత్ డోభాల్ అమెరికా భద్రతా సలహాదారు మార్కో రూబియోతో మాట్లాడారు. దాడుల సమాచారాన్ని ఆయనకు వివరించారు. దాడుల అనంతరం భారత ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థలు అప్రమత్తమయ్యాయి. పాక్ నుంచి ఎలాంటి ప్రతిస్పందన ఎదురైనా.. నిలువరించేందుకు సరిహద్దుల వెంట ఎయిర్‌డిఫెన్స్ వ్యవస్థలు మోహరించాయి. బుధవారం ఉదయం 10.30 గంటలకు పాక్ ప్రధాని షరీఫ్ జాతీయ భద్రతా కమిటీతో సమావేశం కానున్నారు.

### స్పందించిన అమెరికా అధ్యక్షుడు ట్రంప్..

పాక్ ఉగ్రస్థావరాలపై భారత్ చేపట్టిన దాడులపై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ స్పందించారు. ఇండియా, పాక్ పరిస్థితి దారుణంగా ఉందన్నారు. ఉద్రిక్తతలు తగ్గించుకోవాలని ఇరు దేశాలకు సూచించారు. "ఇది హేయమైన విషయం. వారు దశాబ్దాలుగా ఘర్షణ పడుతున్నారు. దీనికి వీలైనంత తొందరగా ముగింపు పలకాలి. రెండు శక్తిమంతమైన దేశాలు రోడ్డుపైకి వచ్చి కొట్టుకోవాలని ఎవరూ కోరుకోరు. భారత్, పాక్‌కు ఎంతో చరిత్ర ఉంది. వీటి మధ్య ఎన్నో ఉద్రిక్తతలు ఉన్నాయి. అయితే ప్రపంచానికి శాంతి కావాలి. ఘర్షణలు వద్దు" అని అన్నారు.






# అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగాలి

## ఎమ్మెల్యే సంజయ్ కుమార్



**కలంజ్యోతి, జగిత్యాల :** అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగాలని పట్టణంతో పాటు పల్లెల అభివృద్ధికీ అధికారులు ప్రజా ప్రతినిధులు కృషి చేయాలని జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ అన్నారు. బీర్ పూర్ మండలంలో అభివృద్ధి కార్యక్రమాల్లో జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ పాల్గొన్నారు. బీర్పూర్ మండలం కొల్వాయి గ్రామంలో ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ కార్యక్రమంలో భాగంగా రూ. 20 లక్షలతో నిర్మిస్తున్న పల్లె దావాఖానాను, రూ.15 లక్షల నిధులతో సీసీ రోడ్డు నిర్మాణ పనులను ఎమ్మెల్యే కుమార్ పరిశీలించారు. తాళ్ళ ధర్మారం గ్రామంలో 20లక్షలతో పల్లె దవాఖానా నిర్మాణ పనులను, బీర్పూర్ మండలం నూతన గ్రామ పంచాయతీ గోండుగూడెం ఆదివాసి (మంగేల) గ్రామంలో 20 లక్షలతో నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. మంగేల గ్రామంలో ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు రూ.5 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేసి, ఈజీసి నిదులు రూ. 20 లక్షలతో వేసిన సీసీ రోడ్డును పరిశీలించి, శ్రీ రామలింగేశ్వర ఆలయం పునః నిర్మాణ పనులకు భూమిపూజ చేశారు. అనంతరం చిత్రవేణి గూడెం లో నిర్మిస్తున్న రూ.40 ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించి, లబ్ధిదారులతో ముచ్చటించి ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలు పై ఆరా తీయగా మొదటి విడతలో రూ.1 లక్ష రూపాయలు మంజూరైన 10 మంది ఆడబిడ్డలు ఎమ్మెల్యే సంజయ్ కుమార్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో కేడీసీసీ జిల్లా డైరెక్టర్లు ముప్పాళ రాంచందర్ రావు, మందాటి ఎంపీడీఓ సాగర్, లచ్చాలు, ఎమ్మార్వో ముంతాజ్ ఉద్దీన్, డిప్యూటీ డీఎంహెచ్ఓ శ్రీనివాస్, డీఈ మిలింద్, మాజీ వైస్ ఎంపీపీ బల్మూరి లక్ష్మన్ రావు, మహంకాళి రాజన్న, నారపాక రమేష్, మాజీ సర్పంచులు నల్ల మహిపాల్ రెడ్డి, పర్వతం రమేష్, చిక్రం మారుతి, మేసు యేసు దాసు, చుంచు శారద నరేందర్, రిక్కల ప్రభాకర్, బందేల, రాజేశం, ఎలాగందుల అశోక్, అజ్మీర ప్రభాకర్,బోడ సాగర్, బనుక శంకర్, ఎడ్ల సుషిన్ నాయకులు మహేందర్ రావు, జక్కినపెల్లి శ్రీనివాస్ రావు, శీలం రమేష్, అడేపు రవికుమార్, గాజర్ల రాంచందర్ గౌడ్, రామకిస్టు గంగాధర్, జక్కుల చంద్రయ్య, ఎలమట్ల హరీష్, మెండు హరీష్, ఎనగందుల శ్రీనివాస్, పుర్క రాంచందర్, చిక్రం భీమ్ రావు, శీలం రవి, నూర వినోద్, పోలస వినోద్ కుమార్, గణేష్, దండికే తిరుపతి, పెంద్రం జలపతి, బర్ల రాజు,గణేష్, పర్వతం రాజన్న, బర్ల పెద్ద రాజేశం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## అంజన్న ఆలయంలో భక్తజన సందోహం

**కలం జ్యోతి , మల్యాల : జగిత్యాల జిల్లా మల్యాల మండలం ముత్యంపేటలోని కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో మంగళవారం భక్తుల రద్దీ నెలకొంది. అర్చకులు స్వామివారిని అభిషేకించి , పూల మాలతో అలంకరించి , ప్రత్యేక పూజలు నిర్వహించారు . వివిధ ప్రాంతాల నుండి భక్తులు అధిక సంఖ్యలో తరలివస్తున్నారు. ముందుగా భక్తులు తలనీలాలు సమర్పించుకొని , ధర్మగుండములో పుణ్యస్నానాలు ఆచరించి క్యూ లైన్ గుండా స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ పరిసరాలలోని ఉప ఆలయాలలో భక్తులతో కిటకిటలాడుతున్నాయి. ఆలయ అధికారులు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పర్యవేక్షిస్తున్నారు.**



## రైతులకు అండగా ప్రభుత్వం

### మాజీ మంత్రి జీవన్‌రెడ్డి

**కలంజ్యోతి, జగిత్యాల :** రైతులకు అండగా ప్రభుత్వం ఉంటుందని మాజీ మంత్రి జీవన్ రెడ్డి అన్నారు. బీర్పూర్ మండలంలోని తుంగూర్ గ్రామంలో అకాల వర్షాలతో పడిపోయిన పంట పొలాలను మాజీ మంత్రి కాంగ్రెస్ నాయకులతో కలిసి పరిశీలించి ఉన్నత అధికారులతో ఫోన్ లో మాట్లాడి పంట నష్టాన్ని అంచనా వేయాలని తెలిపారు. రైతులకు ప్రభుత్వం అండగా నిలుస్తుందిని, పడి పోయిన పొలాలను పరిశీలించి అంచనా వేయాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రమేష్, మాజీ వైస్ ఎంపీపీ లక్ష్మణ్ రావు, సింగిల్ విండో చైర్మన్ నవీన్ రావు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సుభాష్ యాదవ్, సారంగపూర్ మండల అధ్యక్షుడు రాంచంద్రారెడ్డి, మాజీ సర్పంచ్ జితేందర్ యాదవ్, మాజీ సర్పంచ్ ముక్క శంకర్, ఏఎంసీ డైరెక్టర్ జోగిరెడ్డి, మాజీ ఎంపీటీసీ తిరుపతి, శ్రీను, రాజన్న, శేఖర్, లక్ష్మణ్, గంగాధర్, మండల కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడు అఖిల్ , అభిలాష్, మాజీ సర్పంచ్ భూమరావు, మొండయ్య, శేఖర్, తదితర నాయకులు పాల్గొన్నారు.




## బెల్లంపల్లి మున్సిపల్ పరిధిలో నూతన బార్

**కలంజ్యోతి, మంచిర్యాల :** జిల్లాలోని బెల్లంపల్లి మున్సిపల్ పరిధిలో గతంలో మూతబడిన బార్ స్థానంలో నూతన బార్ ఏర్పాటుకు నిర్వహించిన డ్రా పద్ధతిలో ఎంపికైన లబ్ధిదారుడికి అనుమతి జారీ చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో ఆబ్కారీ శాఖ పర్యవేక్షకుడు నందగోపాల్, ఎక్సైజ్ సి.ఐ. గురువయ్యలతో కలిసి డ్రా పద్ధతిలో లబ్ధిదారుడిని ఎంపిక చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బెల్లంపల్లి మున్సిపల్ పరిధిలో గతంలో మూతబడిన బార్ స్థానంలో నూతన బార్ ఏర్పాటుకు నిర్వహించిన డ్రాలో గంద్ర దీక్షితైవు లబ్ధిదారుడిగా ఎంపిక కావడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, దరఖాస్తుదారులు తదితరులు పాల్గొన్నారు.



## కొండగట్టు అంజన్న దర్శించుకున్న మహిళా కమిషన్ చైర్మన్

**కలంజ్యోతి, మల్యాల :** ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టు శ్రీఆంజనేయ స్వామిని రాష్ట్ర మహిళా కమిషన్ నేరెళ్ల శారద మంగళవారం కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు . స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం శారద దంపతులను అర్చకులు వేదమంత్రాలతో ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

4 కలంజ్యోతి
బుధవారం 07.05.2025 General News




## ఎస్సై శ్రీకాంత్‌కు ఉత్తమ పోలీసు రియల్ హీరో

**కలంజ్యోతి, నిర్మల్ :** నిర్మల్ జిల్లా సారంగాపూర్ ఎస్సై శ్రీకాంత్ సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా రాష్ట్ర స్థాయి ఉత్తమ పోలీస్ రియల్ హీరో అవార్డును అందుకున్నారు. గత సంవత్సరం కురిసిన భారీ వర్షాల కారణంగా సారంగాపూర్ మండలంలో జాతీయ రహదారిలో మహబూబ్ ఘాట్ వద్ద అర్ధరాత్రి ఓ కారు అదుపు తప్పి లోయలో బోల్తా పడింది. సమాచారం అందుకున్న ఎస్సై శ్రీకాంత్ ప్రాణాలకు తెగించి అక్కడకు చేరుకొని క్షతగాత్రులను కాపాడారు. వారిని క్షేమంగా హాస్పిటల్ కు చేర్చారు. శాంతిభద్రతల పరిరక్షణ, కమ్యూనిటీ పోలీసింగ్, విద్యార్థుల నేర ప్రవృత్తిని అరికట్టే కార్యక్రమాలు, మహిళల భద్రత ప్రత్యేక చర్యలు,రాత్రి వేళ గస్తీ వంటి,విధి నిర్వహణ శాంతి భద్రతల పరిరక్షణ లో నిబద్ధత చూపిన ఎస్సై శ్రీకాంత్ కు అవార్డు దక్కింది.

## ఫార్మసీ ఆఫీసర్ల సంబరాలు

**కలంజ్యోతి, జగిత్యాల :** రాష్ట్ర వైద్యారోగ్య శాఖలో పనిచేస్తున్న ఫార్మసిస్టులను ఫార్మసీ ఆఫీసర్లుగా పేరు మారుస్తూ రాష్ట్ర ప్రభుత్వం జీవో 71 జారీ చేయడంతో తెలంగాణ ప్రభుత్వ ఫార్మసిస్టుల సంఘం ఆధ్వర్యంలో జిల్లా వైద్యా, ఆరోగ్య శాఖధికారి డాక్టర్ కె ప్రమోద్ కుమార్ కు ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ ఏ శ్రీనివాస్, డాక్టర్ ఎన్ శ్రీనివాస్, డాక్టర్ అర్చనను శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉదయ్ ప్రసాద్ మాట్లాడుతూ ఫార్మసీ ఆఫీసర్లుగా పేరు మార్చడంపై కృషిచేసిన డైరెక్టర్ ఆఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ డాక్టర్ రవీందర్ నాయక్ కు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. పేరు మార్పునకు కృషిచేసిన టీజీపీఏ రాష్ట్ర కార్యవర్గానికి కృతజ్ఞతలు తెలియజేశారు. జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కే ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ.. ఫార్మసిస్ట్ పేర్లను ఫార్మసీ ఆఫీసర్లుగా మార్చడం అభినందనీయమని వైద్య ఆరోగ్యశాఖ లో ఫార్మసీ ఆఫీసర్ల పాత్ర చాలా కీలకమైనదని కొనియాడారు. వీరిపై మరింత బాధ్యత పెరిగిందని పేర్కొన్నారు. అనంతరం జిల్లాలోని ఫార్మసీ ఆఫీసర్లు కార్యాలయంలో కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో (టీజీపీఏ) ఉపాధ్యక్షుడు చిలువేరి ఉదయ్ ప్రసాద్, జిల్లా కార్యవర్గం చీఫ్ ఫార్మసీ ఆఫీసర్ అనూజు కుమార్, జిల్లా వ్యాక్సిన్ స్టోర్ ఫార్మసీ ఆఫీసర్ ఎండి జంషెద్ అలీ, ఫార్మసీ ఆఫీసర్ జిల్లా స్టోర్స్ గిరిధర్, సిరాజుద్దీన్, ఫార్మసి ఆఫీసర్లు రాజా శ్రీనివాస్, జిల్లా నాయకులు షౌకత్ అలీ, భాగ్యలక్ష్మి,మహేశ్వరి, శ్రీలత , చిరంజీవి పాల్గొన్నారు.



## ఘనంగా ఎల్లమ్మ తల్లి కల్యాణ మహోత్సవం

**కలంజ్యోతి, నర్సాపూర్ :** నియోజకవర్గంలోని హత్నూర మండల పరిధిలోని దౌల్తాబాద్ గ్రామంలో మంగళవారం ఎల్లమ్మ తల్లి ఆలయం వార్షికోత్సవంలో దౌల్తాబాద్ బీఆర్ఎస్ నాయకులు పటేల్ శేఖర్ గౌడ్, తుమ్మలపల్లి కిషోర్ పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పటేల్ శేఖర్ గౌడ్, తుమ్మలపల్లి కిషోర్ మాట్లాడుతూ ఎల్లమ్మ తల్లి ఆశీస్సులతో హత్నూర మండల ప్రజలు సుఖ సంతోషాలతోమ ఆయురారోగ్యాలతో ఉండాలని వారు కోరుకున్నారు.

# డివిజన్ అభివృద్దే ధ్యేయం

### శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్

**సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన**




**కలంజ్యోతి, శేరిలింగంపల్లి :** శేరిలింగంపల్లి నియోజకవర్గం అభివృద్ధిలో భాగంగా శేరిలింగంపల్లి డివిజన్ అభివృద్ధి ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం నడుస్తుందని శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ అన్నారు. శేరిలింగంపల్లి డివిజన్ లోగల స్ప్రింగ్ వ్యాలీ లో సుమారు రూ. 80 లక్షల రూపాయల నిధులతో సీసీ రోడ్డు పనులకు పిఏసీ ఛైర్మెన్, శేరిలింగంపల్లి శాసనసభ్యులు అరేఖపూడి గాంధీ తో కలిసి శంకుస్థాపన చేసిన శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ . ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. డివిజన్ లో దశల వారిగా సీసీ రోడ్ల పనులను చేస్తున్నామని రోడ్డు నిర్మాణ పనుల్లో స్థానిక కాలనీవాసులు సహకరించాలని కోరారు. కాలనీలలో ఎటువంటి సమస్యలు ఉన్నా నా దృష్టికి తీసుకువస్తే వీలైనంత త్వరగా పరిష్కారం చేసే విధంగా కృషి చేస్తామన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ హయాంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో అభివృద్ధి సంక్షేమం జోడేడ్ల మాదిరి సాగుతున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రెసిడెంట్ రాజు యాదవ్, ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్, పద్మారావు, గోపినగర్ బస్తీ అధ్యక్షులు గోపాల్ యాదవ్, మల్లేష్, స్ప్రింగ్ వ్యాలీ ప్రెసిడెంట్ సాయి చౌదరి, వైస్ ప్రెసిడెంట్ మనోజ్, జనరల్ సెక్రటరీ చైతన్య, ట్రెజరర్ నర్సింహా రెడ్డి, జాయింట్ సెక్రటరీ రాజేష్, అడ్వైసరీ వైభవ్, శ్రీనివాస్, లక్ష్మి ప్రసన్న, లక్ష్మిప్రియా, రమణి, సమీర, స్ప్రింగ్ వ్యాలీ సొసైటీ మెంబర్స్ తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజల పక్షపాతి కొలను

### మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు

### ఘనంగా కొలను హనుమంతు రెడ్డి జన్మదిన వేడుకలు

### మీ అభిమానానికి రుణపడి ఉంటా కొలను హనుమంత రెడ్డి



**కలంజ్యోతి, కుత్బుల్లాపూర్ :** పేదల మనిషి ప్రజా నాయకుడు కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలను హనుమంత్ రెడ్డి జన్మదిన వేడుకలు అభిమానులు కార్యకర్తల సమక్షంలో బాచుపల్లి తన కార్యాలయంలో మంగళవారం జరిగాయి. అనంతరం కేక్ కట్ గజమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా హనుమంత రెడ్డి మాట్లాడుతూ మీ హాజర అభిమానాలు నాపై ఇలాగే కొనసాగాలని మీ ప్రేమతోనే నేను ఈ స్థాయికి వచ్చానని నేను ఎప్పటికీ పేద ప్రజల వైపే ఉంటానని అన్నారు. నా జన్మదిన వేడుకలు ఇంత ఘనంగా నిర్వహించిన అభిమానులకు కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు రాబోయే రోజులలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందు ఉంచుతామని ప్రజా పాలన ప్రజలందరికీ చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతిరెడ్డి, మేడ్చల్ జిల్లా గ్రంధాలయ చైర్మన్ బొంగునూరు శ్రీనివాసరెడ్డి, కొలను శ్రీనివాస్ రెడ్డి, మేడ్చల్ జిల్లా అధ్యక్షులు ఆర్ లక్ష్మి, యువజన నాయకులు బొంగులూరు కిషోర్ రెడ్డి, డివిజన్ల అధ్యక్షులు ఎస్సీ సెల్ బీసీ సెల్, ఎస్టీ సెల్ యువజన నాయకులు ఎన్ఎస్ యూఐ, నాయకులు తదితరులు పాల్గొన్నారు.





# హామీలు ఎగ్గొట్టేందుకే అబద్ధపు మాటలు

## బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి

- ఉద్యోగులపైకి ప్రజలను ఉసిగొల్పటం అవివేకం
- అప్పులున్నాయని తెలియక హామీలిచ్చారా?



**కలంజ్యోతి, నిర్మల్:** ముఖ్యమంత్రే అప్పు పుట్టడం లేదని వ్యాఖ్యానించటం వెనుక హామీలు ఎగ్గొట్టే ప్రయత్నం కనిపిస్తున్నదని బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి విమర్శించారు. తన వైఫల్యాలను కప్పిపుచ్చుకోవటంలో భాగంగా ఉద్యోగుల పైకి ప్రజలను రెచ్చగొడుతున్నారని మండిపడ్డారు. ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ఆరు గ్యారంటీలను ఎగవేసే కుట్ర చేస్తున్నారన్నారు. నిర్మల్ లో మంగళవారం ఆయన మీడియా తో మాట్లాడారు. సంక్షేమ పథకాలు ఎత్తేసేందుకు ప్రజలను సిద్ధం చేస్తున్నట్లు స్పష్టం అవుతున్నదన్నారు. పీసీసీ అధ్యక్షుడిగా ఉన్నప్పుడు రేవంత్ రెడ్డికి అప్పు గురించి తెలియదా? అని ప్రశ్నించారు. అధికారం కోసం అడ్డమైన హామీలు ఇచ్చి వాటిని అమలు చేయలేక తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారన్నారు. చెడు చెవిలో చెప్పాలి.. మంచి నలుగురిలో చెప్పాలన్న రేవంత్ ఇపుడు రాష్ట్ర పరువు తీస్తున్నారని మండి పడ్డారు. రేవంత్ రెడ్డి మాటల మతలబు తమకు తెలుసన్నారు. ఖరీఫ్ లో ఇవ్వాల్సిన రైతుబంధుకు ఇప్పటికీ గతి లేదన్నారు. యూనివర్సిటీ భూములను తాకట్టు పెట్టి బడా కాంట్రాక్టర్ల బిల్లులు చెల్లించారని పేర్కొన్నారు. ఉద్యోగులు కొత్త డిమాండ్లతో దీక్షలకు దిగితే ఆర్థిక వ్యవస్థ కుప్ప కూలుతుందన్నారు. అలాంటి ఉద్యోగస్తుల బిల్లులు ఎందుకు గుర్తుకు రావడం లేదని ప్రశ్నించారు. తన అసమర్థతను కప్పిపుచ్చుకునేందుకు ఉద్యోగుల పట్ల సామాన్యులకు ఆగ్రహం కలిగేలా మాట్లాడుతున్నారన్నారు. ఫీజు రియింబర్స్ మెంట్ సకాలంలో చెల్లించకపోవడంతో పరీక్షలు వాయిదా వేసే దుస్థితి నెలకొందని ఎద్దేవా చేశారు. రాష్ట్రానికి భరోసా ఇవ్వాల్సిన ముఖ్యమంత్రే ఇపుడు ఉద్యోగులను, ప్రజలను భయపెడుతున్నారన్నారు. రాష్ట్రం అప్పుల్లో కూరుకుపోయింది, ఉద్యోగుల వేతనాలకు కూడా అప్పులు చేయాల్సి వస్తోందని సీఎం రేవంత్ రెడ్డి గతంలోనూ మాట్లాడారని, ఇపుడు తాజాగా అదే పాట పాడుతున్నారని విమర్శించారు. సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడడం చూస్తుంటే కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన కొన్ని హామీలను ఎగ్గొట్టినట్టే అని స్పష్టమవుతున్నదన్నారు. మేనిఫెస్టో హామీలోని మహాలక్ష్మి మహిళలకు నెలకు రూ.2500 సాయం అందే అవకాశం లేనట్లేనని అన్నారు. ఇందిరమ్మ ఇళ్లు ఇప్పటి వరకు ఇవ్వకపోగా కేటాయించిన నిధులు కూడా సరిపోవన్నారు. రాష్ట్రం అప్పుల్లో కూరుకు పోయిందని తెలిసీ కూడా కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో అలవికాని హామీలు ఇచ్చిందన్నారు. ఇపుడు రాష్ట్రం అప్పుల్లో కూరుకుపోయిందంటూ హామీలను అమలు చేయలేమంటూ మాట్లాడడం ముమ్మాటికీ మోసం చేయడమేనని అన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దివాళా తీయడానికి బీఆర్ఎస్ సర్కార్ ఎంత వరకు కారణమో, రాష్ట్రం అప్పుల పాలైందని తెలిసీ కూడా అలవికాని హామీలిచ్చిన కాంగ్రెస్ పార్టీ కూడా దోషినేనని అన్నారు.

# చర్చలు సఫలం.. ఆర్టీసీ సమ్మె వాయిదా

**కలంజ్యోతి, హైదరాబాద్ :** తెలంగాణలో ఆర్టీసీ కార్మికుల సమ్మె వాయిదా పడింది. రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌తో ఆర్టీసీ జేఏసీ నేతలు మంగళవారం చర్చలు జరిపారు. ఈ చర్చలు సఫలం కావడంతో సమ్మె వాయిదా వేసినట్లు జేఏసీ నాయకులు ప్రకటించారు. కాగా, ఉద్యోగు ల సమస్యలపై ముగ్గురు ఐఏఎస్ అధికారులతో ప్రభుత్వం ఒక కమిటీని వేసింది. నవీన్ మిట్టల్, లోకేశ్ కుమార్, కృష్ణ భాస్కర్‌తో కూడిన ఈ కమిటీ ఉద్యోగ సంఘాలతో చర్చించి సమస్యల పరిష్కారం సూచించనుంది. వారం రోజుల్లోగా నివేదిక ఇవ్వాలని ఈ కమిటీని ప్రభుత్వం ఆదేశించింది. కాగా, ప్రభుత్వంతో చర్చల అనంతరం జేఏసీ నాయకులు మాట్లాడుతూ.. ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని కోరామని తెలిపారు. ప్రైవేటు విద్యుత్ బస్సుల గురించి ప్రభుత్వం సానుకూలంగా స్పందించిందని తెలిపారు. ప్రభు త్వమే విద్యుత్ బస్సులు కొని ఆర్టీసీకి ఇచ్చే చర్యలు చేపడతామని పేర్కొన్నారు. సింగరేణి మాదిరిగా రెగ్యులర్ ప్రాతిపదికన కారుణ్య నియామకాలు చేపట్టాలని కోరామని చెప్పారు. కారుణ్య నియా మకాలపై కూడా ప్రభుత్వం సానుకూలంగా స్పందించిందని తెలిపారు. విశ్రాంత ఉద్యోగుల బకాయిలపై సానుకూలంగా స్పందించారని.. వేతన సవరణ గురించి సానుకూలంగా స్పందించారని అన్నారు. ప్రభుత్వంలో ఆర్టీసీ విలీనంపై కూడా సుదీర్ఘంగా చర్చించామని తెలిపారు.



## ముథోల్ కాంగ్రెస్ సమావేశ రసాభాస

**కలంజ్యోతి, నిర్మల్:** నిర్మల్ జిల్లా బైంసాలో మంగళవారం నిర్వహించిన కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం గందరగోళంగా సాగింది. పీసీసీ పరిశీలకులు రాష్ట్ర నాయకులు చంద్రశేఖర్ గౌడ్, ఎండీ అవేజ్ ల సమక్షంలో ముథోల్ మాజీ ఎమ్మెల్యేలు విఠల్ రెడ్డి, నారాయణరావు పటేల్ వర్గీయుల మధ్య మాటల యుద్ధం నడిచింది. దాదాపు గంట సేపు ఈ వాగ్వాదం కొనసాగింది. చివరకు బైంసా ఏఎంసీ చైర్మన్ ఆనంద్ రావు పటేల్, నాయకులు శంకర్ చంద్రే కలుగజేసుకొని ఇరు వర్గాల కార్యకర్తలను శాంతింపచేశారు. అయితే పార్టీ కష్టకాలంలో జెండా పట్టుకుని నడిచిన కార్యకర్తలను పట్టించుకోవడంలేదని నారాయణరావు పటేల్ వర్గీయులు ఆరోపించారు. చివరికి మాజీ ఎమ్మెల్యేలు నారాయణరావు పటేల్, విఠల్ రెడ్డి, వేణుగోపాల చారి తామంతా ఒకటేనని కలిసికట్టుగా కాంగ్రెస్ కి పనిచేస్తున్నామని, భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీకి విజయాలను కూడా అందిస్తామన్నారు.



## బాల్యవివాహాన్ని అడ్డుకున్న అధికారులు

**కలంజ్యోతి, నిర్మల్ :** నిర్మల్ జిల్లా తానూర్ మండలం బోసిలో బాల్యవివాహం జరగనుందన్న సమాచారం అందుకున్న బాలల పరిరక్షణ శాఖ అధికారులు సకాలంలో స్పందించి వివాహాన్ని అడ్డుకున్నారు. బోసి గ్రామానికి చెందిన 14ఏళ్ల మైనర్ బాలికకు వివాహం జరుగుతున్నట్టు గ్రామస్తులు అధికారులకు సమాచారం అందించారు. దాంతో బాలల సంక్షేమ శాఖ, పోలీస్ శాఖ అధికారులు హుటాహుటిన ఘటన స్థలానికి చేరుకున్నారు. ముథోల్ సీఐ మల్లేష్, ఎస్సై, సీడీపీఓ సరోజినీ, ఏసీడీ పీ నాగలక్ష్మి, బాల పరిరక్షణ సిబ్బంది, అంగన్‌వాడీ కార్యకర్తలు తదితరులు అక్కడికి చేరుకుని వివాహాన్ని నిలిపివేశారు. ఇరు కుటుంబ సభ్యులకు కౌన్సెలింగ్ నిర్వహించి, బాల్యవివాహం వల్ల ఏర్పడే దుష్పరిణామాలను వివరించారు. అనంతరం ఇద్దరు కుటుంబాల నుంచి కూతురు మేజర్ అయ్యే వరకు వివాహం జరిపించబోమని హామీ పత్రాలు రాసుకున్నారు. ఈ సంఘటనపై స్పందించిన స్థానికులు, బాలిక భవిష్యత్తు దృష్ట్యా చర్యలు తీసుకున్న అధికారులకు అభినందనలు తెలిపారు.



## రేణుక ఎల్లమ్మను దర్శించుకున్న మల్లేశం

**కలంజ్యోతి, నర్సాపూర్ :** హత్నూర మండల పరిధిలోని దౌల్తాబాద్ గ్రామంలో మంగళవారం శ్రీరేణుక ఎల్లమ్మ తల్లి కల్యాణం, బోనాల కార్యక్రమంలో పాల్గొన్న మెదక్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు మల్లేశంగౌడ్ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎల్లమ్మ తల్లి తెలంగాణ ప్రజలను సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉంచాలని ఆయన అమ్మవారిని వేడుకున్నారు. కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా ఓబీసీ మోర్చా మాజీ అధ్యక్షులు బిట్ల మహేష్, బీజేపీ హత్నూర మండల అధ్యక్షులు ప్రభుగౌడ్, నర్సాపూర్ పట్టణ ప్రధాన కార్యదర్శి రాంరెడ్డి, ప్రధాన కార్యదర్శి హనుమంతు, నాయకులు మహేందర్ గౌడ్, నాగరాజు, మల్లేశం, పూర్ణచంద్ర, తదితరులు పాల్గొన్నారు.